The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూర్పుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥ చందారూ ౬-౦-౦ అర్ధ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	GOLKONDA PATRIKA HYDERABAD, (Dn.) THURSDAY 4-4-1935	ప్రాత ప్రతికకు వెల ప్రత్యేకము

103599

సంపుటము ౯ } శా.శ. ౧౮౫౭ శ్రీయువనామసం॥ చైత్ర శు॥ ౧ గురువారము ౩-౬-౪౪ ఫ. { సంచిక ౨౫

అంతర్వాణి దాహము

(కొలిపాక ఆదినారాయణ శర్మ)

దాహము వేసినప్పుడెప్పుడైనను దాహము తీరునవరకును మంచినీటిని త్రాగవలయును. అటుల త్రాగుటవలన శరీరమునందు శక్తి అభివృద్ధియగును. అటుల దాహమైనప్పుడు త్రాగకుండిన శరీరమునకు అనేకవిధములైన కష్టములు సంభవించును, శక్తి నశించును. దాహమైనప్పుడు తప్పక త్రాగవలయును. దాహము, ఆహారము భుజించునప్పుడు మధ్య మధ్య అయినను సరే, భోజనమునకు పూర్వమైనను సరే పరగడుపుననైనను సరే, భోజనానంతరమైనను సరే. అర్ధరాత్రియైనను సరే. తీవ్రమైన కాలములోనైనను సరే. త్రాగవచ్చును. విషమజ్వరములోనైనను సరే. త్రాగవచ్చును. [illegible]

[illegible]

మాత్రము యెక్కువగా వచ్చుటకు కారణము అతిగా నీళ్లు త్రాగుటయేనియు, అందుచే త్రాగుట తగ్గించిన, మూత్రము తక్కువగా వచ్చుటయు రోగము తగ్గుటయు జరుగునని మొదట అడాక్టరు అరోగికి బోధించుచుండిరి [illegible] పాపము! చివరకు చచ్చినవరకును అనుకొన్నారు. "కొంచెము మంచినీళ్లు త్రాగుటకైనా యిచ్చుట లేకపోయిందిగదా!" అని.

రోగి యొంతటు చనిపోయినా డాని ఆలోచించడం మొదలుపెట్టా డాక్టరు బుద్ధిమంతుడుగనుక. [illegible]

[illegible]

(౧౦ వ పేజీచూడుము)

కొత్తకొండ దేవాలయము

సత్యాన్వేషిగారి ఆక్షేపణలకు జవాబు

„కొత్తకొండ దేవాలయము విగురాని మెరుగు"యను శీర్షికతో వ్రాయబడిన జాబును ౨౩ సర్దార్ది స్న ౧౩౪౪ ఫ. తేది గోలకొండపత్రికలో చూడ నా సత్యాన్వేషి వ్రాతలకెంతయు నాశ్చర్యమైనది. యన్వేషణమందలి యసత్యమును బయల్పడెదను.

కమేటి జవాబు తహశీలాదుసా॥ హుజూరాబాదుగారేర్పాటు చేసినటుల సత్యాన్వేషి వ్రాతయే చాటుచున్నది. త్రోడిసాక్షికై నను. దేవాలయమునుగురించి కొద్దిగనో గొప్పగనో తెలుపుటకొక కమేటిమెంబర్లు విధియనియు, నివిధి నిర్వహించలేగనియు వారు చాటిరి. ఈసంగతి విజావిజములు తెలిపినది లేనిది, సాక్షులను విచారించిన, సత్యాన్వేషికి నిజమైన సంగతి తేటపడును. పక్షపాతబుద్ధిగలవా రెవరయిన నీ సంగతిలో సమర్థించెదరా? నిజము వెలికితొన్న వారల కిందు తాపులేదు. ఇదియిట్లుండ జవాబు తహశీలుదారుగారి నిగురాని యందు ఏర్పాటయిన కమేటికి, ముకమ్మిల్ లెక్కలు పత్రికాముఖమున ప్రకటింప నేటియా సకలనో యన్వేషిగారే చెప్పవలసియున్నది. తహశీలుదారుగారి ఆజ్ఞక్రమము, స్న ౧౩౪౩,౪౪ ఫ. దేవాలయము రాబడిలెక్కలు, మరియు రాబడిన ద్రవ్యము మొత్తము వివరముగా తహశీలులో అమానతుగా దాఖలుఅయినది. సత్యాన్వేషికింకను తెలియవలెనన్న దుచున్నది. ఆన్వేషణము చక్కగా సాగుచులేనటుల నిరాధారపు వ్రాతలే చాటుచున్నవి:

కొందరి సికాయతు దరఖాస్తులపై నేకమేటి యేర్పాటయినట్లు జాబులో వ్రాయబడినది. నన్నకొయతి వ్రాయుచుందరు, కొత్తకొండనసమీప నాసర్వమ్ములేయని, భక్తిపరులేయని గోపకమానసు అట్టివారలు శ్రీస్వామివారినేరక తప్పక వచ్చియుందురు. ఇందులో ముఖ్యసత్యాన్వేషిగారు మాత్రము తప్పక నుత్సవములో పాల్గొన్నటుల జాబు తెలుపుచున్నది. ఇట్టియెడ వీరు నావిషయములో, గొప్పగవచేసి పత్రికలోపలు తీరుల ప్రకటించుటకుబదులు, విలువగల కాలము నిర్హేతుకముగా వృథాపరచక శ్రీస్వామిసన్నిధి యుత్సవములోనున్న కమేటివారిని లెక్కలుచూడ నెందుల కభిలషించరరో, ఆ కొండనంది [illegible] కల్పించుకొనినో తెలియకున్నది. అన్నివివరములు కనుగొనితృప్తి జెందుటేగాక, అవసరమున్న తమ అమూల్యాభిప్రాయములతో, శ్రీస్వామివారి సేవకేలపాటుబడకుందురో? మిక్కిలి యాశ్చర్యము గానున్నది. ఇట్టి వీరు సత్యాన్వేషిలో, కాదు..........లో, పత్రికాపాఠకులే నిర్ణయించెదరు గాక!

కొత్తకొండస్వామి సన్నిధి పూజారీలుముగ్గురిలో, నిర్దుష్టమాత్రము కమేటికొలియుని కోరనుండి, నొకపూజారి కమేటివలదనునభిప్రాయముతో, చేయుచున్న సర్కారుద్యోవహారములవలన, యుత్సవములో రాబడిన ద్రవ్యము, తహశీలులో నిల్వ (అమానతు) గాయుంచబడి. మొదటియిద్దరుపూజారీలు తమహిస్సానవచ్చినద్రవ్యమును, తహశీలునుండిపొందిరి. ఈ రెండువత్సరములలో రాబడినద్రవ్యము, అవసర వ్యయముల న్యాయరీతి వ్యయపరచినవిషయము, నిష్పక్షపాతమెవరయిన, నుత్సవములో పాల్గొన్నవారికి తెలిపిసేయుచుండును. లెక్కలే (ఆధారపత్రములనులే) చూచి తృప్తిబడనోయవారు తహశీల్ లో దాఖలుకాబడిన లెక్కలజాబితాచూచి తనివితీర్చుకొనవచ్చును.

„దేవాలయములోని శ్రీస్వామివారికొరకుగల ప్రధమద్వారమునెపను, ప్రక్కను గలగంది దీపస్తంభమును, అమ్మవారిఆలయ ముఖద్వారముకడపను నే, వాలయమునకెనుకగల పురాతనరాతిద్వారమును, మొదలయినవి నానెపెయించెను, అనాయినో తారాయినో, మాను సత్యాన్వేషినని ప్రశ్నలు" నడుచునుల కలరచెట్టుకపాను. ఏలయన ద్వారమునందుండి [illegible] బయలుదెల్లునో నిజమేమో! ద్వారముకనిపలనుండి. పూజారీలు స్వామిసన్నిధికిమున్నే యిచ్చు నాపుటపనాలనులపలు పెట్టించినుంచిరి. [illegible] తెచ్చియియ్యను, చియ్యము, స్వామివాకము బెంచిపోయుటగలరు. వియ్యమెమ్మ [illegible] బయటనుండుచుములోబడి, స్వామిదర్శనము మార్గమున కొలువిసుగనుగుటను. స్వామివిగ్రహము దిక్కుమొక్కవచులబడే నమునుబడక నప్పుకొని పోయి స్వామిదర్శనమున కొలుదక నుగరుగుటను, కనుగొని స్వామిని మరమునుండిమి నిర్మాణమునుచేసి పాదన్యాసపడేమ నుద్దేశమున్, పూజారీలచే క్రొత్తగ నిర్మింపబడిన చాటుపద్దెలు ప్రాతరాళ్ళు [illegible] బడినవి.

ఇంచెరవది గండదీపస్తంభము, ఆలయముప్రక్క నున్నది తీయించినారని యన్వేషిగారు ప్రశ్న వేసిరి. ప్రక్కనున్నదా? మైనున్నదా? ఎచటనున్నదా! స్థంభము ఎక్కడనున్నది, లేని సంతతరమ వివక్క గాజానేనటుల ప్రశ్న తేటపడయుచున్నది. వీరకేదేవాలయముతో నెంతకాలమునుండి సంబంధముకలిగినదో తెలియకున్నది, గండదీపస్తంభముయొక్క దున్నదొనుగనవీరు, ప్రశ్నించినప్రశ్నలన్నియు, నిరాధారములనియు కల్పితములనియు వేరుగాచెప్పయునవసరము ఇటియలకలకలప్రశ్నలుచెసి. న్యాయవిచక్షణ ప్రజాభ్యున్నతికొరకేర్పడిన కమేటిపై, దురూహలుకల్పించి, నిజమెరుగనిప్రజల (Public) ను మోసపుచ్చి, లేనిపోనిచిక్కులు. కళంకమును తెచ్చిపెట్టుచున్నారు, నిజమెరిగింప, గండదీపస్తంభము దేవాలయము పై యంతస్థునందున్నదన్నట్టుల నే నున్నది.

మూడవది అమ్మవారిఆలయ ముఖద్వారముకడప; ఇదియును. యన్వేషిగారు చూడకయే, ప్రశ్నించినది. కడప పూర్వపురీతిగలె నేయున్నది కడపనిమాద పూజారీలు. తమసతులకూర్చుండబెట్టి, స్త్రీలచేయివ్వబడు కానుకల నపహరించుచునెపమున నిర్ణయించుకొనిన మంటిగద్దె మాత్రమే? ఈగద్దెవలన దేవివద్దకేగి, కానుకలర్పించు స్త్రీలకు పోవనాటంకము గానుండెడిది. దేవిసందర్శనము, భక్తులందరికిగునీతి ఈమంటిగద్దె తీయించబడినది.

నాలుగవది, దేవాలయమునవెనుకగల పురాతనరాతిద్వారము, తీయించినారనువాదము. దేవాలయమునవెనుకటనెట్టిపురాతన రాతిద్వారము నుండలేదు. ఇప్పుడున్న ద్వారమెచటనున్నదా? వెనుకనున్నదా? ఆన్వేషి యాలయములోనికి వచ్చి చక్కగాకనుగొనియున్న వాస్తవమును పత్రికాముఖమున ప్రకటించెదరు గాక! నిజము దేవాలయ ప్రాకారములో నొకప్రక్క మూల గజమువెడల్పున గజమునెత్తుతో రెండుకన్నులు నిలబెట్టి పయినొకకనితె వేయబడియుండెను. అవి ఇపుడో, అపుడో నిరాధారముగ పడిపోవ సిద్ధముగానుండుటు ప్రాకారములోదిగ యాత్రికులపయినబడు ప్రమాదము తప్పింప, తీయించి ఆలయప్రాకారములలోనే పక్కగ పెట్టబడి యుంచబడినవి.

నాలుగుప్రశ్నలు వేసి, ఐదవప్రశ్నకుమొదలయినది నూతనముంచుటయుసునుసిగా, యన్వేషి పదములచే చాలవరల కమురావయుకలుగకమానదు. ఈవిదవ యంశము వీరు వద్దలు లో యన్వేషిగారి యుద్దేశమేమో తెలియకున్నది. ఐదవది. శ్రీస్వామియాలయ ప్రాకారములో నాగ్నేయదిశను, వేరేరు జంగమువారట, స్వేచ్ఛావిహారమునకై. యుత్సవసమయములందుండుటకేర్పరచుచున్న పడిపోయిన ప్రాతమంటిగోడపు టింట్లు, వీటిలో ప్రయుఖానా (గోడెలుగూడ) నుండెను. ఇట్టి ఈ అపరిశుభ్రపుగోడలు, గద్దెలు, పవిత్రదేవాలయ ప్రాంగణమునందుండకూడదనియు. ఉత్సవమునకే తెంచు ప్రజలుచేసెడి యపరిశుభ్రతకు చాటులై యుండునవియు. మశ్శరమున వచ్చెంచుప్రజలు పంకటపడనుంచు నవకాశముతో చక్కగా దేవలయముచుట్టు ప్రదక్షిణ యిత్యాదివిధులకై దిరుగనుద్దేశించి తీయించబడినవి. ఇట్టి యపరిశుభ్రపు కొట్టములతీయించినసంగతి యన్వేషిగారు పత్రికలకెల తెలుపరయిరో? వీరికిసమ్మతమునలేతోచివది గాబోలు? ఇట్టియీ పయినవ్రాసిటివి యుచితరీతినెరిగి పడగొట్టించి, జనులకు సుసువు, పరిశుభ్రత కలుగజేసినది అన్యాయమనియో అసామంజసమనియో లేకేదోయొకరీతి యన్వేషి భావింపవచ్చును.

ఇక యన్వేషిగారేదో ముఖ్యముగుమార్పుని తెలుపుచున్నారు. ఇదేదన. దేవాలయప్రాకారముచుట్టుగల పత్తేదారుల భూములలో నూతనముగానీవత్సరము కొన్నిరాతిగద్దెలుకట్టించి, దుకాణములకిరాయవసూలు చేయుచు, పత్తేదారులకు, బదులేమియు యియ్యలేదని వీరిప్రశ్న. వీరిప్రశ్నలో ఈవత్సరము నూతనముగా కొన్ని గద్దెలు, ఇంతకుపూర్వము కొన్ని గద్దెలు కట్టించిచినటుల తేటపడుచున్నది. పూర్వపుగద్దె లెవరు కట్టించిరి? ఎప్పుడుకట్టించిరి? ఎవరాజచేత? పత్తేదారులనుండి గద్దెలుకట్టించిన భూములు కట్టించినవారలుకొన్నారా? కొన్న భోయెంతవెలకు? పూర్వముకట్టిన గద్దెలపైని. వేయబడినదుకాణ దార్లనుండి దేవయిన కిరాయవసూలు చేయుచుండిరా? లేదా? చేయుచో, ఎవరికి సొమ్ము దారి పెనరిసీయులిచ్చుచుండెడివారు' పూర్వము నిర్మింపబడినగద్దెలపత్తేదారులిపుడుమను న్నారా? గద్దెల నిర్మించినవారలు తమహక్కురక్షణయికై పత్తేదారు లడుగుచున్నారా? ఇదివరకు నిర్మించినగద్దెలకేమియునబదుల, పత్తేదారులకుచెంది, ఈవత్సరము నిర్మించినగద్దెలకేబదులియ్యవలెనని యెవరయినయడిగిరా? వీటియన్నిటికిజవాబు యన్వేషిగారొసంగినచో, యీవత్సరమే యాధారమున గద్దెలుకట్టింపబడినవో వివరించుటకాగలను. ఇన్నిదినములనుండి పత్తేదారులనలేనియాతురత, కేడీసత్యాన్వేషి గారికేకలిగినటులున్నది, ఉత్సవసందర్భములోనున్న యనేకనాయనలకీపాటి న్యాయదృష్టి కనపడలేదు గాబోలు? న్యాయవిచక్షణమార్గము పత్రికాముఖమున విషయముగాన బయల్పరచుటయేగాబోలు? ఈగద్దెలకుండి వసూలుచేయుకిరాయి, పూర్వమునలెనేనారికివారు నపహరించుచుయిత్తుముగాక. పత్తేదారులహక్కును కాపాడుదృష్టితో ను. ముకొణదార్లనమ్మెలచేతనే, శ్రీస్వామియుత్సవసందర్భమున, బాజాలకు కిరాయ భోగంవిజిలీదీపము లనేర్పాటుతో. యాత్రికులకుపాఖాన్లకేరముతో, విశ్రాంతిమునగలగ, శ్రీస్వామిసేవ (మొహర్)తో ఖర్చులివ్వబడినవి. ఈగద్దెలవల కొద్దిభూమిమాత్రమే దేవాలయ వినియోగమునకువచ్చినదికాని. యుత్సవమందు బాబడు. బంగ్లెపద్దులపేరనే భూమికమితమగు బలముగలుగుచు, పత్తేదారులు మిక్కిలిలాభపడుచుండుట పత్తేదారులకు తెలియనిదికాదు. స్వామిభక్తులగుపత్తేదారులగువారల కెవ్వరికి నివిషయములో నేలాటి యాక్షేపణ యుండదని తలంతును.

దేవాలయమువద్దజరుగు మతసాంప్రదాయ, కార్యములనెరవేర్చువారలకు వారలసమ్మతిప్రకారమే రెండువత్సరముల ప్రతిఫలమొసగబడినది. నిజము విచారించ యింతమాత్రపుదేవద్రవ్యమునుపొందుటకు మతసాంప్రదాయక అన్వేషులుకారనియే తోచుచున్నది; ఇందలిరహస్యమేమి? కలేదు కొండరుజంగమువారలు, వతన్ దార్లు. ఏవిధముగు న్యాయహక్కు తమకలేకున్నను, పూర్వమునుండిమతసాంప్రదాయముగా, కొంత దేవద్రవ్యముతమకు చెందుచున్నదను కొండరుతమాశతో, గతవత్సరమునుండగ పొందయత్నింప, కొందరిపెద్దమనుష్యులతీర్మానమువీరలకివ్వదలచిన మొత్తము ద్రవ్యములో సోఖ్యు చేసినది. దేవాలయమునిరాయనుకొరకేర్పరచి, తక్కినదివీరల సమ్మతిప్రకారమే మట్టువేయబడినవి. సోఖ్యు చేసినారని, యన్వేషి దేవాలయమునుండి దేవద్రవ్యమునుపొందుచున్న మతసాంప్రదాయకుల

దేవాలయయోగ్యాదాయమునకొరకు తమప్రయత్నప్రయోగకములు కొంత కాలము తాము సంతోషపూర్వకముగా విడుచుటకూడ విధియని తలంచుచున్నాను

ఇతఃస్ని యటులుండగ సత్యాన్వేషి, విషయానిమెంబరు పట్టుదలతో పనిచేసినాటుల తెలియుచున్నదని తెలిపినారు. దీనిని బట్టిచూడకచూడ వీనయీశ్వర పూజారిగానవచ్చిన పాపమున బోలేదని తేటపడినది

పూజారులలో గొందరికి ఆశ్రమపద్ధతినమునించుట. పూజారీలతో అనకూలము గాకలను ఆక్రమణచేతల సహించకుండుట వలన మెంబర్లకేమిలాభమో యన్వేషిగారిని వివరముగా దెలుపుటకు గోరుచున్నాను. యీ ఎన్నియెత్తులు దేనితో వ్రాయబడినదో చనవిశాలకచక్కగా విశదీకరింపగోరెదను, దేవాలయపాత్రశారములోని ఆక్రమణపూవహితలకు తావులైన యింట్లు. పాతగోడలుమొదలయినవి తీయించుట, ఆక్రమణహితల వారించుటదేశమువ్రాసినదే? ఇవియలన అంప్రశాస్త్రముగా యీవత్సరము కొన్ని తీయించబడినవి. ఇనేరితిత్తక్క-నఅక్రమచర్యలతావులన్నియు. పైపీలపాంమను. ఇందుచేతత్రిమచర్యలలోఅనుటే గాక ప్రజలబత్తిడిచేకష్టపడక, శ్రీస్వామివారియాలయప్రదక్షిణాదులగువిధులు సుఖముగాసాగవే. ప్రతోం విలేప్పుడువాన్నది పూజారీల బయటిప్రక్రమనహితల నిరాకరించ కమీటికి నెతి బాధ్యతయునుండబోదని యన్వేషిచక్కగా నెరుగునుగాక?

యీలాటి యప్రస్తుత నిరాధార వ్రాతలజూచి సత్యాన్వేషిగారు దేవాలయపురాబడిలో నాటపెట్టుకొని తన్నిమేరంగానిటిబెడిద పుప్రశ్నలలో, స్వార్థపరత్వ మెంతమాత్రమును లేని కమేటిమెంబరులపైని లేనిశంకలుకలిగించినారు. సత్యమునకుసాపల్లాన్నయనేమలను నాయుపులలో. వీరొక్కరికేకమీటివారిసనగిటకువరును. ఇట్టివారికల్లవార్తలవిజానిజములుగుర్తించక, ప్రతిష్ఠాసంపాదకులు తమవిలువగలకాలమును, కాగితమును. వృథాపరచి నిజముగుప్తమనుంచి కొన్నదీనులతీవ్రవిమర్శనను యాక్షేపణకును గురిగానున్నమనాకయిని ప్రార్థించుచున్నాను పత్రిక నిజముదెలిసికొనదలచిన నిజముగకేన్నడిని కమేటివారలతోనైన, లేక నిష్పాక్షికస్వామిభక్తులతోనైనను తెలిసికొని పత్రికకు చోటునిచ్చుట భావ్యమని దలతును. ఈలాటి సత్యాన్వేషి బోటివారలచే నొక్కొక్కసమయమున పత్రికకును, ముప్పువాటిల్లునటుట అనేకమారోక్కగా నేరగు

దేవాలయపు పురాతనపరిస్థితులు. కమేటివేర్పడినదాదిచెందిన చక్కనిమార్పులు. విరివము గాజరిగినవి యున్నను వన్నటుల వాస్తవము పత్రికాసంపాదకులు, ఆభిమానులగు పత్రికాసంపాదకులు, తెలియగోరిన, సత్యాన్వేషిగారి పేరేమిటియోనిజము దెలిపిన. సంగతులన్నియు ప్రజాపక్షము [Public]గా నివేదింతును.

ఇట్లు
యథార్థవాది

సికిందరాబాదు (దక్షిణ) ఆర్యసమాజ మందిర నిర్మాణమునకై విజ్ఞప్తి

మహాశయులారా!

రమారమిముప్పదివేండ్లనుండి ఆర్యసమాజము సికిందరాబాదులో పనిచేయుచుండెనను; స్వంతమందిరములేనిపోవుటచే తగినంతకార్యమును చేయజాలకయున్నది. ఎవరైనను ఉపదేశకులు వచ్చినయెడల వారినుంచుటకుగాని, ఏసాధారణసమా, సకలము శాఖాలయమునకో యుంచుటకుగాని తగిన యవకాశములులేవు. కావున యొకవిశాలమైన స్వంతభవనమును మందిరములో నిర్మించుకొనదలచుకొని సికిందరాబాదు సమాజ్యాల లోగలిగెను. కానియీకార్యము పలుప్రజలమీద యీ దానాయముమీద ఆధారపడి యున్నది. దాతలైన మహాశయులారా! మీవలమీకు తోచిన యధాశక్తిసహాయము నోసంగి మాయీశుభకార్యమును నెరవేర్చుటకు సహకరింప వినయపూర్వకముగ వేడుకొనుచున్నారము. యీ కార్యమునకు సుమారు పదునైదువేల (౧౫౦౦౦) రూప్యములు గావలసియున్నవి. మాలో మేము మూడువేల (3000) రూప్యములవఱకు సమకూర్చుకొని యున్నారము. తక్కినభారము మీపైనవుంచియున్నారము. మీ చిత్తము మాభాగ్యము.

విరాళములు సికిందరాబాదు దక్కను జనరల్ హాజాబెల్లో హార్డువేరు మెర్చంట్లు యస్. రామస్వామి కంపెనివారలకు పంపినవారు రసీదుపంపబడును.

సికిందరాబాదు
౮౯ మార్చి ౧౯౩౮

ఇట్లు విన్నవించు
ఆర్యసమాజికులు.

స్త్రీలకు శాసనము అంగీకరించని హక్కులు

రామచంద్రనాయకు గారి ఉపన్యాసము

"సాంఘిక వైజ్ఞానికాభివృద్ధి ఉద్దేశ్యముగా గల మహిళా సంఘము" (Women's Association for Social and Educational Advancement) అను స్త్రీసంఘము వారు స్త్రీలకుగల చట్టసంబంధములగు కష్టములను గూర్చి వరుసగా కొన్ని యుపన్యాసములను యిప్పించుచున్నారు. వాటిలో మొదటి యుపన్యాసము మార్చి ౨౬ వ తేదీనాడు సాయంకాలము ౫॥ గంటలకు రెడ్డి విద్యార్థి వసతిగృహములో నిచ్చిరి. హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నవాబ్ మిర్జా యార్జంగు గారు అధ్యక్షత వహించిరి. టాస్కరు సతిగారు ఉపన్యాసకుని అధ్యక్షుని సభికులకు పరిచయము చేసిరి. తమ ప్రారంభోపన్యాసమందు టాస్కరు సతిగారిట్లు చెప్పిరి. "బ్రిటిషు యిండియాలోను, మన హైదరాబాదునందు యితర సోదర సంస్థానములలోను స్త్రీలకుగల శాసన సంబంధములగు కష్టములను గూర్చి) ఒక్క ఢిల్లీ స్త్రీలకు శ్రద్ధ వహించుట కష్టమే ప్రారంభించినారు. భారత శాసన సభలోను యీ విషయమును గూర్చి ఆలోచించుటకు ఒక కమిషనును (వీరందరు పెద్దలను) నియోజించవలసినదని అడుగుచున్నారు. హైదరాబాదులో స్త్రీ సంఘమైనందున మా సంఘము స్త్రీలకుగల చట్టసంబంధములగు కష్టములను తెలిసికొనుట విధియైయున్నది. విద్యలేని కారణము చేతనో, పరదాచాటుననే జీవించవలసి వచ్చుటచేతనో తమ విషయములు తామే జాగ్రత్త చేసుకొనజాలని వారికి తోడ్పడుటకై అట్లు తెలిసికొనుట మాకు ముఖ్యము.

యీ విషయమున్ను వివరముగా నొవిసర్యైన అభిప్రాయములకు రావలెనని మా కోరిక. ఇందువల్ల మేము ఇండియాలో సాంఘిక పరిస్థితులను, ముఖ్యముగా యిప్పుడు మన హైదరాబాదులో సాంఘిక పరిస్థితులను బాగుపరచుటకై స్థిర ప్రయత్నముల పట్టుదలతో సాగించుచుండగలము."

పిమ్మట టాస్కరు సతిగారు రామచంద్రనాయకు గారికి ఆరోజు ఉపన్యాసమిచ్చి నందుకు దయ కోరి యిచ్చుచున్నందుకై కృతజ్ఞతను చెప్పి నవాబ్ మీర్జా యార్జంగు గారిని అధ్యక్ష పీఠమలంకరించ ప్రార్థించిరి.

న్యాయమూర్తులు అధ్యక్షపీఠ మలంకరించి స్త్రీలకుగల శాసనసంబంధమైన హక్కులను గూర్చిన విషయము ప్రపంచమంతటను శ్రద్ధతో ఆలోచించబడు విషయమనియు, అది తమకు అభిరుచిగలదనియు చెప్పిరి. "ఈ విషయము చర్చించి జరిపియు సంభాషణలుగావించియు దేశము నుద్ధరించవలెను. స్త్రీలను తెలివిగలవారినిగను, వారిలోపములన్నవారే తమగొనగలవారిని చేయగల్గినంతవరకు, సంస్కరణము సాధ్యముగాదు" అని చెప్పిరి.

పిమ్మట రామచంద్రనాయకు గారు ఉపన్యాసము ప్రారంభించిరి.

మంచిపలుకుబడిగల్గి వివేకవతులగు నారీమణులు సభ్యురాండ్రుగాగల యీ శ్రేష్ఠమైన సంఘమును ప్రశంసించుచు నాయక గారు ఉపన్యాస విషయమును ప్రారంభించిరి. స్త్రీలకు శాసన సంబంధములగు కష్టములను గూర్చిన సమస్య యిప్పటిది కాదని యీయుగము, యీ శతాబ్దియని చెప్పిరి. గతశతాబ్దిని బాలవిద్యాకాలమని ప్రసిద్ధి జెందినది. ఆదేవిధముగ ఈ శతాబ్ది స్త్రీల మాతృకాలమని పిలువబడును. జాతీయదృష్టిలో చూచినచో స్త్రీలబంధవిమోచనము చాలముఖ్యము. ఎందుకనగా అందువల్ల వివిధమతస్థులనైకమత్యము సిద్ధించి జాతీయాభివృద్ధి కలుగును. స్త్రీవిమోచనముచే దేశమునకు మేలు కలుగును దానికి ఇక్కడ వివిధమతస్థులు సభ్యులుగాగల యీ మహిళాసంఘము వారు ఏర్పరచిన యీ సభ చాలును. దీనివల్ల ఇండియాయొక్క ఆర్థిక సమస్యను చాలవరకు పరిష్కరింపవచ్చును. ఆర్థిక సుస్థిరత లేదు. యింక నియితరములగు కారణములచేతను యిండియా నానాటికి దరిద్రమగుచున్నది. ప్రతిదేశము ఆర్థిక స్థితిని బాగుచేసుకొనుటకై ప్రయత్నము చేయుచున్నది కాని ఇండియాలో మన స్థితి యేమి? జనసంఖ్యలో సగముండు మానవులను నిరుపయోగముగ చూడబడుచున్నారు. ఇందువల్లమనము యితరదేశములతో పోటీచేయలేకున్నాము. మన ఆర్థిక సరిస్థితులను యిట్లుండుటకు కారణము ఈ హైదరాబాదు రాజ్యములో విద్యావిషయకముగ ఇక్కడ నూటికి నలుగురే చదువుకున్నవారు. మిస్ మేయో పుస్తకమును రచించినపుడు అందరును ఒక్కటిగా గోలపెట్టిరి, కొన్నిపతివారును యిండియాలో స్త్రీల స్థితిగతులలో ఏదో లోపమున్నదని ఒప్పుకొనవలసి యుండును. ఆంగ్లేయులు ఇండియా కతని దివ్యభవనమనియు, భారతీయులు ఇల్లు ఆకెచోట్ల స్త్రీయొక్క చెఱసాలయనియు ఒకరు చెప్పియుండిరి, తమ స్త్రీలస్థితిలో మార్పు అవసరమని ప్రతి భారతీయుడును ఒప్పుకొనవలెను. ప్రపంచము గతశతాబ్దిలో చాల మారినది. పశువుల మేపుకొని జీవించుదశనుండి మనము నాగరికస్థితికి వచ్చినాము. సాంఘిక విలువలు, యితరములగు విలువలు చాల మారిపోయినవి. ప్రజలందరికిని ప్రపంచమును పోటీ యెంతగొప్పదిగా దేశములో యెటువంటి సాధనమునుగూడ ఉపేక్షించజాలము. తెలివిగల స్త్రీల సహాయమును అంతకంటె తక్కువచేయజాలము. వారికేయెంతమాత్రము తక్కువకాము. వారికి విద్య సమానముగా చూచి విద్య చెప్పుచున్నారు.

నాగరికతయొక్క అన్ని దశలలోను స్త్రీలు ముందుండిరి. పూర్వము రాజ్యములయొక్క పట్టి పట్టణములు మాత్రముండినపుడు స్త్రీలు యిండ్లలో యింటిపనులు మాత్రము చూచుకొనుచుండిరి. తర్వాత యుద్ధములు వచ్చినపుడు గెల్చినవారు స్త్రీలను పట్టుకొని బానిసలచేసిరి. ఈ సంకేత సంకర రాజ్యము లైనపుడు వ్యక్తులహక్కుల విషయము వచ్చెను. అప్పుడు బానిసలవలె చెప్పినమాట వినడముకన్న తెలివితో తోడ్పడుట యెక్కువ లాభకరమని కనుగొనబడెను. ఈప్రకారముగ వ్యక్తి స్వాతంత్ర్యము హక్కులు యేర్పడినవి. విజ్ఞానము వ్యాపించగానే పశుబలము యొక్క గొప్పతనము నశించెను. ఈకాలము వచ్చునరికి స్త్రీలకు ఆస్తి కలిగియుండుటకుగాని పౌరసత్వమునకుగాని హక్కు లేదని శాస్త్రములు విధించుచున్నట్లు అభిప్రాయము స్థిరపడెను. భర్త లేనివారికి ప్రతినిధులైరి. గట్టి ప్రభుత్వము లేనందున సాంఘికాభిప్రాయములును, సివిల్ అభిప్రాయములును మతాభిప్రాయములతో కలిసిపోయెను. ఈస్టిండియా కంపెనీవారు ప్రజలకుటుంబములు, ఆచారములవిషయములలో ప్రవేశించక అవిషయములయందు యేవ త్యమువచ్చినట్లు వారిని పోనియ్యసాగిరి ప్రజలు కంపెనీమీద భక్తి గలిగియుండుటకు చెల్లించినచాలునని తృప్తిపడిరి. ఇంగ్లాండులోను స్త్రీలకోటింగుహక్కు ఉద్యమము ప్రారంభించబడునంతవరకు స్త్రీలకష్టములట్లేయుండెను. ఇప్పుడు పార్లమెంటులో నేనాకమంత్రివర్గములోను స్త్రీ సభ్యురాండ్రుగలరు. కొన్ని వారములక్రిందనే ఫ్రాన్సువారి హక్కులను అంగీకరించెను. ఈసంస్థ ఇండియాకే ప్రత్యేకమైనది కాదు. ఇక్కడచిత్రమేమనగా ప్రభుత్వమువారు యీవిషయములలో కల్పించుకొనవిష్టపడరు, మతాధికారులు పనిచేయుటలేదు. పనిచేయుచున్నను వారికి అధికారములేదు.

ఒంటరిఇంటిలో మూలకూర్చొనియుండుటవల్ల స్త్రీలు తాము పురుషులకంటె తక్కువయని తలచుటకు ప్రారంభించినారు. ఇదిమా చిక్కొందరు స్త్రీలు సంస్కరణములకు తావలెనని అనుకొనుటలేదు కొంటివారికీయపనిలేదని చెప్పుచున్నారు. జీవహింసచేయరాదని శాసనము నేర్పరచునపుడు మృగములు ఆసంస్కరణము నుకోరియుండెనా? అయినను అంతమాత్రము పోబనిలేదు. స్త్రీలుకొందరు తమస్థితిని చూచుకొని దేశమంతట నుఆందోళన ప్రారంభించినారు. తమకుసంబంధించిన శాసనములు, తమకు శాసనము లిచ్చుహక్కులు యెట్టివియుండునో తమగుణము సాంఘికహోదాఎట్లు యుండునని స్త్రీలుగ్రహించినారు. వివాహవిషయములో పురుషులకుండు హక్కులు స్త్రీలకుగలవా అని స్త్రీలడుగుచున్నారు. పురుషులవలెనే స్త్రీలును పునర్వివాహము చేసికొనగలరా? ముసల్మానుపురుషుడు "తల్లాక్" అను మాటను మూడుసార్లు ఉచ్చరించి విడాకులబొందవచ్చును: ముసల్మానుస్త్రీలకిది అంతసులభమా? వాస్తవమే, పురుషులు స్త్రీల నెప్పుడును సమముగా చూడరు. స్త్రీలకు వారివారి కర్బ్బులలో పేరుటకు అపేక్షణలేదు. వారుసొమ్ములు ధరించవచ్చును. మోటారుకారులలో షికారుపోవచ్చును. అయితేయిదంతయు వారిహక్కు గాదు. పురుషులఅనుగ్రహమే. ఎవరుగాని పూర్తిగా అనుగ్రహములపై వృద్ధిజెందజాలరు. మత విషయములను సివిలువిషయములను సివిలువిషయములతో కలుపుటవలన హిందూముసల్మానులలో స్త్రీలస్థితి దురదృష్టస్థితియైనది.

మతమనగా మానవునికి భగవంతునితోగల సంబంధమును గూర్చినది. సాంఘికవిషయములు శాసనవిషయములు అట్టివి గావు. కానిహిందూవుగాని మహమ్మదీయులుగాని రెండునుమతగ్రంథములపై ఆధారపడియుండుటవల్ల శాసనబద్ధము లైనహక్కులు అనుసరింపలేకుండపోయినవి. అయితేహిందూశాస్త్రములు అంతకఠినమైనవికావు అవికాలాను సారముగ మారునట్టివి. రోజుకురోజుకు ఆచారములన్నియు శాసనములగుచుండెను. మనదేశములో శాసనము తేర్చుటయు మూలములో ఆచారము అతిప్రాచీనమైనది. ఆచారమెట్టిదనగా పొలములో కాలిబాటవంటిది. పలువురు పలుమారు అబాటనే నడువగనే అందరు అట్లేనడచుచుందురు. ఆచారము శాసనమును మార్చుటను హిందూశాస్త్రము అంగీకరించెను. వివాహమును పవిత్రకార్యముగ తలచబడినను వితంతువివాహము ఆచరణలోనేయుండెను. పండితులుప్రాచీనగ్రంథములకుగూడ కాలానుసారముగ అర్థము చెప్పుచుండిరి. ఆచారము హిందూశాస్త్రములను అతిక్రమించుచుండెను. నవీనప్రభుత్వములు రాగానే యీ ఆచారముయొక్క ప్రాధాన్యము తగ్గినది. ఆచారముల స్థానమున శాసన సభలువచ్చినవి. కోర్టుకాలపరిస్థితులను గమనించి చట్టములను చేయుట శాసన సభయొక్క విధి. మనకష్టముల కన్నిటికిని మూలకారణము శాసన సభలతో లేకపోవుటకు, యీకాలములో యేర్పడిన ఆచారములు శాసనములుగ పరిగణింపబడకుండుటయు నైయున్నది. వేలకొలదిమంది చెప్పెడు మాట యైనను నేను అచారముగ లెక్కించబడుటలేదు. శాసనసభ జోక్యముకల్గించుకొన్నను కొంతవరకే ఆనాటి శాసనసభ పోనేపోదు. వితంతువివాహమును శాసనసిద్ధముచేయు హక్కును అవసరమయినవచ్చినప్పుడు ఉపయోగించుటకు సిద్ధముగానుండును. కానిదేశములో అట్టివివాహములు అనేకములు జరుగుచున్నను వేలకొలదిమంది జనులు శాసనము కావలయునని కోరుచున్నను శాసనసభవారు వితంతువివాహ శాసనసమ్మతముగా వించుటకు గలహక్కును వినియోగింపరు.

తర్వాత నాయకుగారు హిందూధర్మశాస్త్రములకు వివిధవ్యాఖ్యాతల వివిధార్థములను వివరించి ఈభేదములకు కాలములో వివిధరాష్ట్రములకు రాకపోకల సౌకర్యము లతక్కువగానుండుటయేయని చెప్పిరి. హక్కు అనగా యేమి అనుదానిని వివరించుచు నాయకగారు ఒకపనిని యితరులచే చేయించుటకుగాని చేయనియ్యకుండుటకుగాని నిర్బంధించగల శక్తివిధముగు శక్తిఅనివారు చెప్పిరి ప్రాచీనకాలములో బలమేహక్కుగనుండెను. కానితర్వాత అభిప్రాయముయొక్క బలముతగ్గిపోయెను. ఇకనైతే హక్కు, ఇదిపరిసరములనుబట్టి మారును. ప్రస్తుతము విచారించవలసినవిషయము స్త్రీలకుశాసనము అంగీకరించుహక్కులు; స్త్రీలకు ఆస్తికి యజమానురాండ్రుగనుండుహక్కున్ను, వివాహముగా సంబంధపుహక్కులున్ను, పశువులకుకూడ తనుసొత్తుఅనుభోగముగలదు. స్త్రీలు మాత్రము ఆ హక్కుల ననుభవించలేరు. ముసల్మానుస్త్రీలకు ఆస్తిలో భాగముండుటవారి యదృష్టము, హిందూ స్త్రీలకు భరణమునకు మాత్రము చాలినంత యివ్వబడుచున్నది, స్త్రీలు ఆస్తి నిర్వహించలేరు అనిచెప్పుదురు. అయితేఅనుభవములో యీమాట అబద్ధమని తేలినది. ఇపటమతిన్నారిని ఆస్తికియజమానురాండ్రుగానుండుటకు హక్కులేనివారినిగ చేయునదేది?

ఉపన్యాసమును ముగించుచు నాయకుగారు స్త్రీలసమస్య ఒకదేశమునకు మాత్రమే సంబంధించినదిగాదు. అంతర్జాతీయము. స్త్రీలకువారిహక్కులనిచ్చి వారికి రాజకీయములలో తగినస్థానమునొసంగినచో ప్రపంచమందు జార్జన్యము న్ను యుద్ధమును త్యజించుకాలము రాగలదు.

నవాబ్ మీర్జా యార్జంగు గారు ౬.౫ గంటలకు అత్యవసరమైనపను లుండుటచే ఉపన్యాసము మధ్యలో లేచి పోగా మేజర్ యం.జి నాయుడు గారు అధ్యక్షస్థానము నలంకరించిరి. అభిరుచిగ ఉపన్యాసము నేర్పరచినసంఘమువారితరఫున మిస్ ఇరేజ్ గారు ఉపన్యాసకునకును అధ్యక్షులకును కృతజ్ఞతా వందనము తెల్పినపిమ్మట సభముగిసెను.

జిల్లాల వార్తలు

యువరాజుగారి ఆగమనము

(స్వ విలేఖరి)

వరంగల్లు, ౨౯-౩-౧౯౩౬

౧౩౪౫ ఫసలీ తేదీన శ్రీయుత యువరాజా గారు హైదరాబాదునుండి వరంగల్లుకు విజయము చేసి (ఖిలాలో షాహీ) మహల్ లోనివాసము చేయుచు సాభాల్ పరిసరప్రాంతములలో శికారుచేయగలరని వరంగల్ జిల్లా అధికారులు బందోబస్తు చేయుచున్నారు. తిరిగి తేదీ రెండవది బయలుదేరగలరని తెలియుచున్నది.

వరంగల్ కోటలో షాహీ మరమ్మతులు

ఆసారుఖదీమా సిరస్తానుంచి వరంగల్ ఖిల్లా ఖుషీమహల్ సమీపమందు కాల్పులకు తగిన ఏర్పాటులను చేయుచున్నారు.

వంటవాని మరణపు వదంతులు

ఆకారపు చెన్నయ్య శ్రేష్ఠిగారి కుమారులగు నర్సింగం గారు వరంగల్ గిర్నిబజారు పోలీసునాకా సమీపములో మూడుఅంతస్తుల మేడకట్టించిరి. ఈసంవత్సర ఫాల్గుణశుద్ధ శుక్రవారమునకు సరియగు ౧౯౩౬ దినము గృహప్రవేశమును నిశ్చయించుకొని హనుమకొండ కాపురస్థులగు (బ్రాహ్మణ) సుబ్బయ్యగారిని అద్దె మొదలగు వంట పదార్థములు చేయగలరని నిర్ణయించుకొనిరి. పీయనురువ రముల్లో రాత్రి కొంచము తినుచుండగా ప్రజలకు పరిపోవునట్టుల ఉదయమువరకు సిద్ధపరచిరి. ఇంతలో బ్రాహ్మణుని స్వగృహదేవతా క్రమమును అద్భుతమైనట్టు రమాదిగుణములతో గృహప్రవేశ మహోత్సవము జరుగుచుండెను. పాపము బ్రాహ్మణునికి జ్వరము మొదలై వృద్ధి చెందెను. శుక్రవారము సాయంత్రంవరకు శరీరస్థితి సరిపోవుచు యజమాని సంతోషములో మగ్నుడైయుండెను. శనివారము ఉదయము స్వగృహస్థుడైన బ్రాహ్మణుని యొద్దలబండిలో పరుండబెట్టి హనుమకొండకు తీసుకొని పోవుచుండిరి. ఇట్లు బ్రాహ్మణుడు కొంత దూరము వెళ్లగనే మార్గములో ప్రాణములు వదిలెను. సమస్త లోకులు ఆశ్చర్యమగ్నులై పరిపరివిధములుగా వాదుకొనుచున్నారు.

వరంగల్ తాలూకా తహశ్శీలు జమాబంది

౨౭-౩-౧౯౩౬ వ నుండి వరంగల్ తాలూకా తహశీలుదారుగారు ౭గంటలరాత్రి జమాబంది షరతులు వ్రాయ ప్రారంభించినారు. ప్రతిదినము రాత్రి షరతులు వ్రాయుచున్నందువల్ల రైతులు హాజరయి పటేలుపట్వారీలు తప్పువ్రాత అవిషయమును మనవి చేసుకొనగలందులకు సరియైన సమయము దొరకుచున్నది. ఈసంవత్సరము వరంగల్ తాలూకా జమాబందీ అవ్వల్ తాలూకాదారు సాహెబ్ గారు జమాబందీచేసినచో బీద రైతులరక్షణ కాగలదని రైతులు సంతోషమగ్నులై భగవంతుని ప్రార్థించుచున్నారు.

హనుమకొండ వార్తలు

౨౯-౩-౧౯౩౬ వ నాటిరాత్రి తిసర్కారు దవాఖానాలో వైద్యులను ... పెట్టుకొనిపెట్టుకొని చప్పు డు ... ఈ కార్యము జరిగినట్లు వదంతి.

మసూచికము

హన్మకొండ ప్రాంతమందు కొన్ని కొన్ని చోటులలో అమ్మవారి వ్యాధిములు ప్రారంభమాయినవి.

పంటలు

మిరపతోటలు కొన్నిచోట్లలో కోతకువచ్చినవి. వేసంగి పంటలు కొన్ని చోట్ల మిక్కుటముగా ఫలించినవి. ... నాటినదియును చిన్న చిన్న దినుసులు ...

యువరాజురాక

[illegible]

గ్రంథాలయారంభము

నెలాంయిలాకా పాల్వంచ సంస్థాన ... మండపపల్లి గ్రామమందు, శ్రీసీతారామాంజనేయ ప్రార్థన సమాజ ప్రస్తుతమందిరమున, స్వస్తిశ్రీచాంద్రమాన శ్రీశ్రీశ్రీ యువ నామసంవత్సర మాఘబహుళ దశమి బృహస్పతివారము ఉదయము ౯ గం. ౧౦ గంటలకు, శ్రీ వెంకటరామరాయ ఆంధ్ర ప్రా... ఆధ్వర్యమున, యువపేరిట నొక గ్రంథాలయము నెలకొల్పి ప్రారంభోత్సవము బహుజనసమక్షమున జయప్రదముగా జరుపబడెను. ఇట్టి భాషాభివృద్ధి కార్యక్రమమునకు, ప్రభువుల యొక్క ఉత్సాహాదరణయు, ఉద్యోగులకు ప్రోత్సాహమును, విద్యా నిరీక్షకులవాగ్దోరణియు పురజనుల ప్రోత్సాహమును, ఏతద్విషయమున సహాయ్యమును యొసగు ... యున్నది కావున యీయొల్లర కాయిరాలో గ్రంథాలయభాగ్య మభివృద్ధిచెందుటకు ... ప్రారంభమునకై ... చేయుచున్నాను.

శ్రీయువనామ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి

ఇట్లు
భాషాభిమాని
అడ్దంకి గంగరాజు,

పరారీఅయినదొంగలు పట్టుపడుట

జిల్లావరంగల్ నుండి యిట్లు తెలియుచున్నది. లాహోర్ సింగ్ రతన్ సింగ్ అనుయిద్దరు సారాయిమ్యాపారులకు జిల్లా రక్షకశాఖవారు పట్టుకొనిరి. సోహన్ లాల్ అనేయతనిని ... పోలీసులు వెతకుచుండగా వారు పరారీయైయుండిరి. ఇంత ... కొన్నిరోజులు చేసి ... తెలియుచున్నది.

తుఫాను గాలివల్ల నష్టం

నాందేడ్ జిల్లా ఖంధార్ తాలూకాలో యిటీవల జోరుగా ... గాలివల్ల పెద్ద పెద్ద వృక్షములు, ఇండ్లకప్పుల పెంకులు ఎగిరిపోయినవని ... గొప్ప వర్షము ... నష్టమయినదని తెలియుచున్నది.

జాగీరులలో మాఫీ

మ. ఘ. వ నిజాం ప్రభువుగారి ఆజ్ఞప్రకారము పాల్వంచ సంస్థానములో రైతులకు ... రెండణాలచొప్పున ఖరీఫ్ ... యీసంవత్సరము మాఫీచేయించినట్లు తెలియుచున్నది.

పాయిగా జాగీర్దారులకు ... జాగీరులలోను రాష్ట్రపు దయాదాక్షిణ్య ... శ్రీవారి ఫర్మానా ప్రకారము ... రెండణాలచొప్పున మాఫీగావించినారు. వీరి ఔదార్యము ప్రజలు ప్రశంసించుచున్నారు.

శ్రీవారి ఫర్మానా ప్రకారము ... పల్లి యిలాకా ... లోని ప్రజలకు ... రెండణాలచొప్పున మాఫీ ... తెలియుచున్నది.

తమపదవిని స్వీకరించిరి

లెఫ్టినెంటు కర్నల్ అలీమిర్జా అష్రఫ్ కమాండింగ్ ఆఫీసర్ ... హైదరాబాదు ... సెలవు పూర్తియైనందున తేది ... తమ పదవియొక్క చార్జీ తీసికొనిరని తెలియుచున్నది.

శ్రీ యువరాణీగారి నీలగిరి ప్రయాణము

శ్రీయువరాణి దుర్రెషహవారు ... బేగం సాహెబా గారి ... ప్రయాణములో వారివెంట ...

... బహదూర్ మేజర్ బి ... ఆరోగ్యశాఖ ... మెడికల్ ఆఫీసర్ ... నర్సులు ... ఆఫీసు ... తోడుగా వెళ్లిరి.

గోలకొండ పత్రిక

శ్రీయువనామ సం॥ చైత్ర శు॥ ౧

గురువారము

జాగీరు రైతులయెడ ధర్మము

నేడు రాష్ట్రరాష్ట్రమునకేగాక దేశదేశములకును రాకపోకల సౌకర్యములు ఒకఅర్ధశతాబ్దికిపూర్వము కంటెను చాలయెక్కువ. అట్టిసమయములో ఒకదేశము ఉదారపద్ధతుల నవలంబించుచు అభివృద్ధిమార్గములోనుండ తక్కిన దేశములలోకూడ అట్టిపద్ధతులు అవలంబించుటకై ఆందోళనజరుగకుండనుండజాలదు. ఇక ఒక్కరాజక్రిందనుండు ఒక్కరాష్ట్రములో రెండుమూడుభాగములుండి ఒకభాగములో ఒకపద్ధతియు ఇంకొకభాగములో యింకొక పద్ధతియు యెన్నాళ్లుండగలవు.

మనరాష్ట్రమునుచూచినచో, యిందు ఖాల్సాఅనియు సర్ఫెఖాస్ అనియు, జాగీరులనియు మూడు ముఖ్యవిభాగములుకనబడును. మొత్తముమీద సంస్థానమునుదృష్టిలోనుంచుకొన, సంస్థానప్రజలు బ్రిటిషిండియాలో నుండునట్టి వాక్స్వాతంత్ర్యము, సభాస్వాతంత్ర్యము మొదలగునవి తమకులేవనియు సంస్థాన ప్రజలు బ్రిటిషిండియావారికంటె అభివృద్ధిలో వెనుకబడినవారనియు తలచుచుందురు. మనరాష్ట్రములో జాగీరుప్రజల స్థితిని ఖాల్సాయిలాకాప్రజలస్థితితో పోల్చిచూచిన అదేమాటచెల్లును. జాగీరుప్రజలు అభివృద్ధి విషయములో ఖాల్సాయిలాకా ప్రజలకంటె వెనుకబడియున్నారు. మంచిఉదారబుద్ధిగల జాగీరుదారులపాలనక్రింద సుఖముగనుండు ప్రజలుగల జాగీరులలో మనరాష్ట్రములో లేవని మేము చెప్పుటలేదు మేము ప్రస్తావించు ఏ అన్యాయములును, మధ్యయుగమువాటివలె నుండునవియు అనువిధనామములపన్నులభారము క్రిందక్రుంగుచు విద్యావైద్య సౌకర్యములేవిగాని లేక స్వాతంత్ర్యమనునది యెంతమాత్రమును లేనిప్రజలుండుజాగీరు విషయము. ఇట్టి ప్రజలఅవస్థలను చూచుచు ఉపేక్షించగలజాగీర్దారులేగాని ఖాల్సా యిలాకాలో నున్నటులే మన జాగీరులలోగూడ సంపదలేనా యని ఉపేక్షించజాలరు. మనకు మన జాగీర్లలో యెంత అధికారమున్నదో ఖాల్సాయిలాకాలో అంత అధికారమును మ. ఘ. వ నిజాం ప్రభువుగారికి లేకనేనా వారు ప్రజలకోరికలను మన్నించునది అనుయోచనయే వారికిఉన్నట్లు కనబడదు. లేనిచో ఖాల్సాలో యింతమాఫీలిచ్చినారు, జాగీర్లలో మేముచేసికొన్న పాపమేమిఅని రైతులుపెట్టుమొర వారిచెవులకు యెక్కకుండపోవునా? మ. ఘ. వ. ప్రభువుగారు మర్యాదగాయిచ్చిన సలహాను వారుగుర్తించకపోవుదురా?

దయామయుడగు ప్రభువరేణ్యునికి అజ్ఞాపించక తప్పినదికాదు. ఎట్లైనను ౧౩౪౩ వ ఫసలీలో కంటె ౧౩౪౪ వ ఫసలీలో యెక్కువమంది జాగీరుదారులు ఖాల్సాలో యివ్వబడినంత మాఫీలను అమలుపరిచినట్లు యెంచవచ్చును. ౧౩౪౪ వ ఫసలీ మాఫీలకు అనుజ్ఞనివ్వుటకు మ. ఘ. వ. ప్రభువుగారు ౧౩౪౩ వ ఫసలీలోవలెగాక యీసారి యీమాఫీ విషయమై జాగీరుదారుల కందరికిని తెలియబరచవలసినదని కొంచెముగట్టిగా చెప్పుటవల్లనే యీసారి యింతఫలమైనను కలిగినది. కాబట్టి ప్రభువుగారుయిపుడు స్పష్టముగా ఖాల్సా యిలాకాలో ౧౩౪౪వ ఫసలీ ఖరీఫు ఆబీకిస్తీలలో యెంతమాఫీ లొసంగబడినవో అంతమాఫీలను జాగీరుదారులందరును చిన్న, పెద్దయను భేదములేక ఒసగవలసినదని ౧౭ జిలహెజ్ ౧౩౫౩ హిజ్రినాటి ఫర్మానిముబారక్ ద్వారాఆజ్ఞప్రసాదించినారు.

ఈఆజ్ఞకుముందే ౧౩౪౪ వ ఫసలీ ఖరీఫు, ఆబీకిస్తీలు వసూలుచేసికొన్నచారై, కిస్తీలువసూలై పోయినవికాబట్టి మాఫీలేమిటిలని యే జాగీరుదారైనను చెప్పవచ్చునని ప్రభువుగారుముందుగానే ఆలోచించి, ఆజ్ఞాపించబడిన మాఫీవలన భారము రైతుపైనుండి తీసివేయబడవలసినదేయను దయాబుద్ధితో, ఆ మాఫీలు ౧౩౪౪ వ ఫసలీ ఆబీ, తాబీకిస్తీలలోనైనను, అవికూడ వసూలైనచో ౧౩౪౫ వ ఫసలీ ఖరీఫు, ఆబీకిస్తీలలోనైనను సరిపుచ్చవలసినదని ప్రత్యేకముగ ఆజ్ఞాపించినారు.

జాగీరుదారుల స్వతంత్రాధికారములను గౌరవించుట యుక్తమే. కాని ప్రజలకు అన్యాయము అని వారిహృదయములు పరితపించుచున్నపుడు ప్రభువుగారు తగిన ఆజ్ఞచేయక ఉపేక్షించుటవల్ల జాగీరుదారులకే యెక్కువనష్టము కలుగగలదు. ఇపుడు ప్రభువుగారు అనష్టము తప్పించుటకై శ్రద్ధవహించినారు.

హైదరాబాదులో జాగీరుదారుల యొక్కయు జాగీరు ప్రజలయొక్కయు యోగక్షేమములను గూర్చి ఆలోచించు జాగీరుదారుల సంఘము గలదు. మ. ఘ. వ. ప్రభువరేణ్యుని ఆజ్ఞానుసారముగా సంఘమువారు తీర్మానముచేసి ఆ యాజ్ఞ అమలుజరుగునట్లు చూచుటమేలు.

ఉప్పుపన్ను తగ్గింపబడుట

కాంగ్రెసుపార్టీ విజయము

ఢిల్లీ, ఏప్రిల్ ౧ –

ఉప్పుపన్నును పూర్తిగారద్దుచేయవలెనని సేటుగోవిందదాసుగారు ప్రతిపాదించిన తీర్మానము ౭౧–౫౭ వోట్లచే నిరాకరింపబడెను. ఉప్పుపన్నును ౧–౪–౦ నుండి ౧–౨–౦ లకు తగ్గింపవలెనను ప్రతిపాదనము ౭౦–౫౫ వోట్లచే నంగీకరింపబడుటచే కాంగ్రెసువారికి విజయము సంప్రాప్తమయ్యెను. ఉప్పుపన్ను ప్రజలకు చాలాబాధాకరముగనున్నదనియు, ప్రజలు తక్కువతినుచున్నారనియు, కాంగ్రెసువాదులు [illegible] స్పష్టముచేసిరి.

స్థానిక వార్తలు

నైజాంసాగర్ ప్రాజెక్టు

మా ఘ. వ. నైజాం ప్రభువుగారు

ప్రారంభోత్సవమును జరుపుట

౨౬ అర్దిబెహెస్తు ౧౩౪౪ ఫ. నాటి ఉదయమున మహారాజా సర్ కృష్ణప్రసాదుగారు ఆదిగాగల ప్రముఖులుగల సభవారియెదుట మ ఘ నైజాముప్రభువుగారు నైజాంసాగరుయొక్క ప్రారంభోత్సవము జరిపిరి. ఆసమయమున మ. ఘ. వ ప్రభువుగారు యిట్లుపన్యసించిరి. —

మంజీరానదికి అడ్డముగ కట్టబడిన యీ ఆనకట్ట అతిరమ్యమైనది. దీనివల్ల ౫౦ చదరపుమైళ్ల విశాలముగల భాగమున సరస్సుఏర్పడుచున్నది ఇదివరకు వంధ్యభూములుగనుండిన చాలభూములు యికమీదట సారవంతమైన పాడుభూములుగ నుండగలవు ఇంజినీరులుచేయగల ఘనకార్యములను యీయొక్క కార్యమే తెలుపుచున్నది ప్రపంచములో దీనికిసమమైనది వేరొకటియుండదని భావించుచున్నాను హైదరాబాదురాజ్యముయొక్క ప్రధానఇంజనీరు నవాబ్ అలీనవాజ్‌జంగ్ బహదూరుగారియొక్క నేర్పరితనమును యీగొప్పకార్యము చాటుచున్నది వారి సలహాదారు అనుచరబృందముచే నిర్మింపబడిన కాలువలును పొలములను విశదపరుచుచున్నవి ఈసరస్సుయొక్క ఔన్నత్యము నాకాశ్చర్యమును సంతసమును కలుగజేయుచున్నది కాని యీచర్యవల్ల ప్రజలకేర్పడు లాభమును గూర్చి యోచించినపుడు నాకుగల్గు ఆనందమునకు మేరయేలేకున్నది ఈసరస్సుయొక్క నిర్మాణమునకై అనేకవేల కూలీలు నియమింపబడిరి వారికి తగినట్టి ఉద్యోగము కల్పింపబడెను కర్షకులుగూడ శాశ్వతలాభములను దీనివలన పొందెదరు జనులక్షేమముకొరకు నేనెల్లప్పుడు కోరుచుందును వారిక్షేమముకై నెనెట్టికార్యమునకైన సిద్ధముగా నుందును సంవత్సరముకొకసారి ప్రతిసంవత్సరము యీసరస్సు సదాజనులకు జలమును యివ్వుచుండగలదని నమ్ముచున్నాను

నైజాంప్రభువుగారు తరువాత ఓ మంత్రమువల్ల ద్వారము లెత్తి నీటిప్రవాహింపజేయుటకు ప్రారంభించెను.

పి డబ్ల్యు. డి మినిష్టర్ ఇంజనీరు గారును నవాబు అలీనవాజ్‌జంగుగారు ప్రజాహితకార్యములందు మ ఘ వ నైజాంప్రభువుగారు శ్రద్ధవహించుచున్నందులకు కృతజ్ఞతను వెల్లడించిరి

మ. ఘ. వ. ప్రభువుగారి

నిజామాబాదు ప్రయాణము

మ. ఘ. వ. శ్రీనిజాంప్రభువుగారి ఆగమనసందర్భములో ఆమోస్ట్ ఆరెపాడ్జిక్ తామీరాత్ ప్రభుకోర్టుద్వారము [illegible] పైనల పరుపుల జరిపుటలనుచక్కగ అలంకరించిరి ఎక్కడుదిగుబడుమోటరు వల్లధూళి కండ్లలో పడకుండ నిల్లులువీధులపై చల్లించిరి శ్రీ ప్రభువుగారివెంబడి రాకుమారులు రాకుమారికలు మహారాజా సర్ శ్రీకృష్ణప్రసాదు బహదర్‌గారు నవాబుఅలీనవాజ్‌జంగ్ బహదర్‌గారు నవాబు కమాల్‌యార్జంగు బహదర్ మిష్టర్ సాల్ మోర్స్ ఆరెపాడ్జిక్ సాహెబ్ నవాబుసుల్తాన్ యార్జంగు బహద్దరుగారు, యింకను పలువురు ప్రభువుగారి విడిదిచోట ఆహారపానముల ఏర్పాటులు చక్కగా నుండెను. కొంతసేపటివరకు శ్రీప్రభువుగారు తమ పరివారసహితులై నిజామాబాదుకుచేరిరి జిల్లారక్షకశాఖ మొహతమీం అగు అబ్బుర్జగాడు మిక్కిలి చాకచక్యముతో ఏర్పాటు చేయించియుండిరి.

యిస్పెషల్‌మాహీ మూడు గంటలకు నిజామాబాదునుండి కాందేశంపోవుమార్గమునకై బయలుదేరి అక్కడి మూత్తేదారు అగు మౌల్వీఅబ్దుల్ సత్తార్ ఖాన్ సాహెబ్, ఆలీనవాజ్‌జంగు బహద్దరు, మండలాధిపతియగు మౌల్వీమిర్జా మహమ్మదు బేగుసాహెబ్, మిష్టర్ మోర్స్ ఆరెపాడ్జిక్ సాహెబ్, మిష్టర్ [illegible] స్వాగతమొసంగిరి. [illegible] ప్రభువుగారు [illegible] వచ్చిరి [illegible]

[illegible] (నిజాంరాష్ట్ర వార్తలు)

[illegible] ౧౩౪౮ [illegible] వరుసగా జరిగిన విచారణ అనుసరించి [illegible] చేసినది యెందరికి [illegible] తెలియబరచుచున్నాము.—

నిజామాబాదు [illegible] వర్ధమాన మాదుసులకు నీళ్ళ [illegible] చేయబడు [illegible] సంపాదించుటయు వర్తక [illegible] తయారు చేయుచున్నారట

ఖమ్మంమెట్టులో పారిపసులు చేయు మాలమాదుసుల సంపాదన [illegible] తీర్పరచుకొనినది

[illegible] ఖమ్మంమెట్టు మాలమాదుసుల శాల [illegible] ఏర్పాటుచేసిరి [illegible] సంతోషము [illegible] పాటలు [illegible] ప్రబోధము చేయబడెను

ఖమ్మంమెట్టు ఆదిమాంధ్ర ప్రహ్లాద [illegible] ప్రవేశమునకై ౭ కరణ [illegible] ఆదిమాంధ్రులు [illegible] ఇంకను [illegible] లాటములు జరుపబడెను

అజంతా చిత్రములు

[illegible] సాయంకాలము [illegible] మహబూబ్ కాలేజీలో అర్కియాలజీ [illegible] అజంతా చిత్రములను గురించి ఉపన్యసించిరి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పలువురువచ్చి యుండిరి [illegible] అజంతా చిత్రముల బొమ్మ చూపుచు ఒకటిన్నరఘంట కాలము ఉపన్యసించిరి

కీర్తిశేషులైన పండిత కేశవరావుగారి స్మారకచిహ్నము

కీర్తిశేషులైన పండిత కేశవరావుగారి స్మారకచిహ్నముగా హైదరాబాదు [illegible] ఒక వసతిగృహము [illegible] దీనికై ౫౦౦౦౦ [illegible] కావలసి యున్నవి [illegible] యియ్యవలసినదని [illegible] కార్యకర్తలు కోరుచున్నారు

కష్టమునుండి పడుట

[illegible] ఒక యువకుడు [illegible] వచ్చుచుండెను [illegible] పడిపోయెను [illegible] తెలియుచున్నది

ఉద్యోగ పరిమితి

ఆరోగ్యశాఖ సహాయ కార్యదర్శులగు లెఫ్టినెంట్ మహమ్మదు అష్రఫుసాహెబ్ గారి ఉద్యోగ పరిమితి అయిపోయినందున గత శెహర్వర్ ౧౩౪౮ఫ నుండి ఒక సంవత్సరము పొడిగించుటకుగాను మంజూరి ఒసగబడినది. వీరు ఇప్పుడు ౨౭ అర్దిబెహష్తు ౧౩౪౮ఫ నుండి సహాయ కార్యదర్శిపదవియందు చేరిరని తెలియుచున్నది

కర్నల్ నార్మన్ వాకరు గారి సెలవు

ఆరోగ్యశాఖ కార్యదర్శి అగు కర్నల్ నార్మన్ వాకరు గారు వేసవిసుఖదినములు గడుపుటకై ఇప్పుడు ఇంగ్లండుదేశము పోవుటకు గాను ప్రభుత్వమునుండి నాలుగునెలల సెలవుగైకొని తే ౧౮ ఏప్రిల్ నాడు వెళ్లుచున్నారనియు వీరిస్థానములో లెఫ్టినెంట్ కర్నల్ మహమ్మద్ అష్రఫుసాహెబ్ గారు తాత్కాలికముగ పనిచేయుదురని తెలియుచున్నది

మొహర్రంలో నగరరక్షకశాఖ యేర్పాట్లు

---

౨౮ అర్దిబెహష్తు ౧౩౪౮ఫ

నగరరక్షకశాఖవారి వివరము క్రింద నుదహరింప బడినవి

తేది ౯ మొహర్రం ౧౩౫౮ తేది ౯ నాడు [illegible] సాహెబ్ గారి సవారి వచ్చిపోయే వరకు యేవిధమయిన మోటారువాహనము రోడ్లపై నడుపుటకు అనుజ్ఞ నొసగబడక ౧౦ మొహర్రంనాడు బీబీకా ఆలము యేరోడ్లనుండి [illegible] వెడలునో అప్పుడు మోటరుల రాకపోకలకు అనుజ్ఞ యొసగబడదు [illegible] చాదరుఘాట్ బ్రిడ్జిపై వెళ్లు మోటరు [illegible] గంటకు [illegible] మైళ్లకంటె యెక్కువ యుండకూడదు [illegible] ఏర్పాట్లు [illegible] పుండవలెను దీనికి [illegible] రక్షకభటులు [illegible] యేవైపునుండి వచ్చునో ఆవైపువసే వెడలవలెను

కుక్కవానిహత్య

మెదకుజిల్లాలోని యెల్లారెడ్డి తాలూకాలో [illegible] గ్రామములో [illegible] ఎన్మిదవ సంవత్సరము [illegible] కాల్చిచంపినట్లు [illegible] రక్షకశాఖవారు [illegible] పట్టి తెచ్చి జాబితాకై కార్యాయి [illegible] తెలియుచున్నది

తాలుఖుఖమ్మము మరియు మధిరలకు సంతోషవార్త

హైదరాబాదులో సుప్రసిద్ధ దంతవైద్యులగు డాక్టరు అబ్దుల్ గఫూరు సాహెబుగారు కొలది రోజులకొరకు ఖమ్మములో కాండ్లకూరయ్యగారి బంగ్లాలో దిగియున్నారు

సీమతాళ్లతో చేయబడిన దంతములు తయారుచేయుదురు తినుటకును, నమలుటకును బాగుగమాట్లాడుటకును నిజమైనపండ్లవలె పనికి వచ్చును సరియైనధర గ్యారంటీపనితనము నిజమైనదంతములలో నొప్పియున్నను కదులుచున్నను మందు ఇంజక్షను యిచ్చి తీసివేయుదురు

కొలదిరోజులే యుందురు త్వరపడుడు!

గోలకొండపత్రికా ప్రచురణములు

ఉచ్చల విషాదనాటకము	0 12-0
కృష్ణార్జున సంవాదము	0 6 0
సంఘోద్ధరణ	0 6 0
కర్నూలురాజ వంశావళి	0 2 0
కృష్ణాలహరి	0 1 0
సుధాలహరి	0-2 0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0 1-6
రఘునాథ	0-1 0
చారుమినారు	0 1 0
పంచముల చరిత్ర	0 3-0
హాలీకల్లారు జంత్రి	0 2-0
కార్లు కుబూలియ్యతులు 100 కి	2-0 0
ప్రాంసరీనోట్లు ,,	2 0-0

నోటు — హిందువుల పండుగల పోతులు ఖర్చైపోయినవి

నిజాంరాష్ట్రమందు ధరలు

౧౩౪౮ ఫసలీ ఫర్వర్దీ ౧౩౪౮ మొదటి పక్షములో నిజాం రాష్ట్రమంతట నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదులధర లెట్లుండెనో క్రింది పట్టికవలన తెలియనగును. హాలీ రూపాయి ౧ కి ఎన్ని శేర్లు చటాకులు ఉండెనో తెలుపబడినవి

జిల్లాలు	మొరటురకపు బియ్యము	మొదటిరకపు వడ్లు	రెండవరకపు వడ్లు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్క జొన్నలు	ఉలవలు	ఉప్పు
హైదరాబాదు నగరము	7 8			8 0	9 6	12 0			11 0	9 0
వరంగల్లు	8 1	16 4	18 8	7 1	12 15	12 5		13 5	6 1	9 3
కరీంనగరు	8 6	16 1	17 15	8 1	11 15			11 4	10 8	9 4
ఆదిలాబాదు	8 12	5 2	17 0	8 11	13 10			11 5	10 7	8 2
మెదక్కు	7 5	15 0	17 11	9 10	11 2	11 0		11 0	10 1	8 14
నిజామాబాదు	9 5	15 3	16 10	10 8	11 12			13 8	10 15	9 0
మహబూబునగరు	7 4	16 8	17 11	6 9	11 5	11 8	17 6		8 9	8 1
నల్గొండ	7 6	15 1	16 ?7	6 11	13 5	11 11		12 0	8 13	9 4
ఉస్మానాబాదు	7 8			11 6	14 3	3 4		13 0	13 15	9 7
బీదరు	6 11		10 0	10 8	14 2	13 2			15 15	8 10
[illegible]	7 0	14 8	16 8	1 1	2 0	10 0			11 1	8 7
[illegible]	6 15		6 12	10 11	14 9	10 1			12 0	9 9
[illegible]	6 2	14 4	14 0	7 11	11 10	13 1	2 0		10 0	8 5
[illegible]	[illegible] 8			11 14	13 1	11 6			13 0	9 0
[illegible]	6 0	13 2	14 14	7 0	10 7	10 5			6 15	8 [illegible]
[illegible]	6 2	[illegible]	13 0	11 6	11 12	13 9	15		11 1	8 4

ఆదిమాంధ్రులెవరు?
మాలలా? మాదిగెలా?

ఆదిమాంధ్రశబ్దము మాలాదులలో చాలాకలవరము పెట్టుచున్నది. అసలు ఆంధ్రులన కేవలము మాలలేయనియు, మాదిగలు కొందరి యొక్క తిరస్కారమునకు గురియైనను ప్రతిష్ఠించిన మా స్వజాతియ గాయకులు కొందరు తలంచుచున్నారు. కావున మా సంశయము నివారణ చేయుదురని వేడుకొనుచున్నాము. (పిసరికిరన్న పంతులు.)

నిజాంరాష్ట్ర నిమ్న జాత్యుద్ధరణ

ఖమ్మము సహాయనిధి దానములు

మ.రా.రా.శ్రీ. అమృతలాలు గారు	౩-౦-౦
„ ఊటుకూరు వెంకట్రామారావుగారు	౧-౦-౦
„ ఊటుకూరు వెంకటేశ్వరరావుగారు	౧-౦-౦
„ ఆయితరాజు జీడికంటి రామారావుగారు	౧-౦-౦
„ నరసింగ్ ప్రసాద్ గారు	౧-౦-౦
„ వనం వెంకట నరసింహారావుగారు ౫ ౨ రెండుపట్టెపుకోయి ప్రస్తకము లిచ్చినారు.	
„ పసుపులేటి వెంకటయ్యగారు	౩-౦-౦
మాడుగూపోయిల హాస్టలును చేసినారు.	

ఖమ్మముమెట్టు ఆదిమాంధ్ర పాఠశాలకుగాను నెలచందాలు చేసిన ధర్మదాతలు

మ.రా.రా.శ్రీ. నరసింగ్ ప్రసాద్ గారు	౨-౦-౦
„ సుగ్గల అమృతలింగముగారు	౧-౦-౦
„ ఆయితరాజు జీడికంటి రామారావుగారు	౧-౦-౦
„ డాక్టర్. ఏ రామచంద్రరావుగారు	౨-౦-౦
„ డాక్టర్ కొత్తవెంకట నారాయణగుప్త గారు	౦-౮-౦

B. N. ఏతాలూకాలోని నెలచందాలవల్ల ఆతాలూక ప్రథమోపన్యాసకులు ఆదిమాంధ్ర పాఠశాల స్థాపించబడును. నాయకులమాత్రము ఉద్దేశింపబడి ఆయా ఖర్చులకు వినియోగపరచబడును.

ఏర్పాట్లు

ప్రతితాలూకా యందు ఆదిమాంధ్రులవద్దనుండి గ్రామములో వారందరివద్దను ఆయాపెద్దలతో కొంతధనము చందాలుగా వసూలు చేయుటకు ఏర్పాట్లగుచున్నవి.

ఉగాది

ఉగాదిపాటిపరకు కార్యనిర్వాహక సం. ప్రచార నివేదిక యొక్క విశేషములు తెలుపబడును. [illegible] వివరములు చదువవలసిన ప్రశ్నలకు జరుపబడును.

ప్రచారము

మన రాష్ట్రములో ఆదిమాంధ్రసంఘము సంచారప్రచారకులు నెలలకొలది తిరుగుచుండుట [illegible] ఆదిహిందూసాంఘిక సేవాసమితివారు [illegible] బాగుండును. లేదా మాల మాదిగె జాతులలోనుంచి త్యాగమునకు వారెవరైన బయలుదేరదలచిన పత్రికముఖమున వెల్లడించవచ్చును.

శ్రీ యువాబ్దము

బి. యస్. కేశవరావు.

సీ. కాలాంతరమునగు శిశిరమునకు జంకి
చిగురుటాకులు మర్గి చేలవిరులు
ప్రాదివెలుఁగుగిర్ని లేదివాలె గ్రక్కిన
విరులుపుప్పొడులచే విరిసెవిభులు
పండుటాకులరాలి పల్లవావృతములై
పూవు మొగ్గలదోడ్తో ఫలము
బాదలు
సురభిరాగముతో సుమపటలంబుగా
పొదరుల సవమూర్ప్రి పొందు
గులము
తే. గీ. లేతచిగురులు బూదెని లావిచూచి
పాపులాపన్నవిసవర గా వచ్చువలిరి
చంచరీకాళి ఝంకారముల సంచరించె
యువనవాబ్దంబు వెలివెల్ల నవతరింప.
సీ. విమలు మొగ్గలునేక వికసించచివురాకు
నెమ్మియూకలు తోయ గమ్మ
గూర్చు
మిసిమిమెక్కనగకల సుకుబబానసముద్ర
కలిగిచెడిక్రింద గాయమంచు
చేతోలగో వడిచిన్నిగోడలవెంట
కసువులతో బచ్చి కలుకునడువ
వెలుగు శైలముమందు పొంకమెక్కనకేలు
గాలివెన్నెలవంటి తాపసూర
తే. గీ. విశ్వమానవహృదయాశ్రిత విషయాని
ఆలాపించనగోపాల బాలకృష్ణ
కాంతినెలకొల్పుమయ్యాని అంతరంబు
ఈ యువాబ్దంబు వందస్ర వింశతులోలక

ఇట్లు
భాషాసేవకుడు
౨౯-౩-౩౫ బి యస్ కేశవ రావు
విద్యాశ్యేదవైద్య గణపురం ఖమ్మం

ఫుట్ బాల్ పోటీ

నిజాంకాలేజి గ్రౌండులో వై. యం. సి. ఎ. మరియు ఆర్ట్స్ కాలేజి [illegible] వారికిని జరుగబోవు పోటీ ౩౦ తారీఖు మొదలు జరుగును. పోటీ జరుగగలదు మరియు ఆట ముగింపు ౧౩ తేదీ సాయంకాలము గెలిచినవారికి బహుమతులు [illegible] హోటల్ క్రీముకును పోటీ నిజాంకాలేజి గ్రౌండుపై నేయనగును. టికెట్లు ఆవసరము లేవు.

బహుమతులు

రవణప్పహిల్ ౧౯౩౫ సంవత్సరంపాఠ్య నిర్ణయ కాలేజీలో బహుమతులు యివ్వబడును. బహుమతులను యిచ్చుటకు నియామకులైనవారు [illegible] వారిని ఏర్పాటు గా నిర్ణయించినట్లు తెలియుచున్నది.

గోలకొండ కవుల సంచిక

పుటలు ౪౫౦

పటములు ౩౨ కవులు ౩౫౪

వెల — ప్రకటిత కవులకు ౮ అణాలే
గోలకొండపత్రికా చందాదారులకు ౧ రూపాయి
ఇతరులకు — ౨ రూపాయిలు

గమనింపుడు:—

కవుల వారలకొంచెము గ్రంథముద్రణమైనది [illegible] ౧౦ అణాలగుచున్నవి. గ్రంథము ఖర్చు ఎక్కువైనందున [illegible] తెప్పించుకొనుట యెట్లు [illegible].

వి. పి. ఖర్చుల యుక్తముగా సైకము మనీఆర్డరు చేసినవారికే గ్రంథము పంపబడును. ఇకముందు వి. పీలు పంపబడవు.

దొరకు స్థలములు:—

శ్రీ. దూపాటి వెంకటరమణాచార్యులుగారు హనుమకొండ

శ్రీ: వనం వెంకట నరసింహారావుగారు ఖమ్మంమెట్టు (కొత్తపేట)

గోలకొండ పత్రికాకార్యాలయము గ్రూపుబజారు హైదరాబాదు (దక్కన్)

మహావసంతకుసుమాకరము

ఇయ్యది జగత్ప్రసిద్ధమైన ఔషధరాజమనుట నిర్వివాదాంశము. మధుమేహమను భయంకరవ్యాధి ముఖమునబడి ప్రపంచ సౌఖ్యములకు దూరులై పరితపించువారి పాలిటికిది అద్వితీయమైన మేహముల పాలిటికది శ్రీరామబాణము!!

మరియు, మూత్రవ్యాధులు, శ్వాస, కాస, క్షయ, పలువిధములగు మేహరోగములు, పాండు, వివిధ ప్రమేహములు, జీర్ణజ్వరములు, కాళ్ళచేతులయందలి మంటలు, తిమ్మిరులు, మందశ్వాది సమస్త వ్యాధులనుండి విముక్తి నొందించి! మాతనోత్సాహము, సంభోగశక్తి, వీర్యవృద్ధి అధికతేజస్సును, కలుగజేయుటయందును దీనికిదిసాటి యనుటలోను నాశ్చర్యములేదు.

స్త్రీల గర్భాశయ వ్రణములు, రజోదోషములు, కుసుమవ్యాధులు, గర్భస్రావ పతన దోషములు, యిట్టివి యననేల? సమస్త సంతాన నిరోధకాంధకారము పటాపంచలొనరించు మార్తాండ సదృశము. నాచతుర్విధవంధ్యాదోషములహరించి దీర్ఘాయుబలసమృద్ధము తేజోవంతము, సమస్త సద్గుణవంతము, శేకవంశ ప్రతిష్ఠలకు అలంకారమగు సత్సంతానము ప్రసాదించును.

తులం ౧కి ౩౦—౦—౦

సశాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు క్రయమునకు సిద్ధముగా నున్నవి. కోరువారికి కేటలాగు ఉచితము.

శ్రీ సరస్వతి ఆయుర్వేద ఫార్మసి
ప్రొప్రయిటరు ఆయుర్వేదవిశారద
కొత్త వెంకటనారాయణ గుప్త
యం. బి. హెచ్. ఇబ్రహింపట్టు (నైజాం)

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్ హైదరాబాదు

(స్థాపితము 1923)

హెడ్డాఫీసు :— మచిలీపట్నం
బ్రాంచీలు :— బెజవాడ, ఏలూరు, కాకినాడ
పే ఆఫీసులు :— రాజమండ్రి, సామర్లకోట

సీజన్ డిపాజిట్లు

౧౯౩౫ సంవత్సరము జనవరి ౧వ తారీఖునుండి సీజన్ డిపాజిట్లు (అనగా ఆరు నెలలకు తక్కువ వాయిదాగలవి) నూటికి 3¼ వడ్డీచొప్పున పుచ్చుకొనబడును. వివరములు హెడ్డాఫీసులకుగాని బ్రాంచిఆఫీసులకుగాని వ్రాసిన పంపబడును.

రు ౫౦౦౦ లు మించిన మొత్తములకు రెండుసంవత్సరములకు, సంవత్సరమునకు నూటికి రు ౪ లు చొప్పున వడ్డీ యివ్వబడును-

సుల్తానుబజారు
హైదరాబాదు
19—1—35

ఏజంటు

హాలివుడ్డు చేసిన ప్రశంస

డాక్టర్ నాలీ — హాలీవుడ్, యు. యస్. ఏ.,

అయ్యా,

మీ "లోధ్ర" నిజముగా స్త్రీలకు చాల శ్రేష్ఠమైనదనియు, అద్భుతమైనదనియు మీకు తెల్పియజేయుటకు నాకు ఆనందమగుచున్నది. నేను నా సొంత మందుల సంచిలో దానినిఉంచుకొని పోవుటకు మరువుటగాని మఱచిపోను. స్త్రీలు ప్రయాణముచేయు సమయములలో అదిచాలతోడ్పడియుండును.

మీవిశ్వాసపాత్రుడను
నాలీ

కేసరికుటీరము, యగ్మూరు, మద్రాసు

శ్రీలక్ష్మీ పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చేయుటయేగాక అన్నివ్యాధులపోగొట్టును, నొప్పులు, వాపులు, చీము కారుట దుర్గంధము పోగొట్టును. అన్నిచోట్లను దొరకును. ధర డబ్బా, రెండరకములున్నవి. డబ్బా ౧కి. ఒక అణా. ఒక సారపాకెట్ తెల్పును కే. యల్. నారాయణ అండుకో., హోల్ సేల్ ఏజెంట్లు, అందు కమీషన్ ఏజెంట్లు. ప్రొప్రైటరు, హైదరాబాదు.

భగవాన్లాల్ నారాయణజీ అత్తరు వ్యాపారము
మక్ళీకమాన్ హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కేవలము చౌకధరలకు అమ్మబడును.



మావద్ద అమెరికాదంతములు (శ్రేష్ఠమైనవి) హైకోలైట్ ప్లేటులో నూతనపద్ధతిగా తయారుచేయబడును. ఒకసారి కట్టించుకొనిన తమజీవిత కాలములో తిరిగికట్టించుకొన అవసరములేదని గ్యారంటి యివ్వగలము.

పండ్లనొప్పులు, పుచ్చులు, నోటిదుర్గంధము, ఔషధములచేతను యింజక్షన్ లిచ్చి అద్భుతముగా నివారణచేయగలము. పేదసాదలకుతగు రీతిని చార్జిచేయబడును.

డాక్టర్. ఆర్. యస్. దుర్గయ్య, దంతవైద్యులు
దవాఖాన-విక్టర్ అండుకో,
సుల్తాన్ బజారు హైదరాబాదుదక్కన్

శ్రీకృష్ణాభవన్ రెస్టారెంట్

శుచియైనది ఫలాహారములు, మధ్యాహ్నభోజనము ప్రత్యేకముగా లభించును ... అన్నియు చౌకధరలకు అమ్మబడును.

కే. యస్. కృష్ణయ్య (ప్రొప్రయిటర్)
అజీజ్ బిల్డింగ్, "సెయింట్ జార్జెస్ (గ్రామర్ స్కూల్" ఎదుట,
కింగ్ కోటి రోడ్డు హైదరాబాద్ (దక్కన్)

గోలకొండపత్రికా ప్రచురములు

ఉత్పల విషాదనాటకము	0-12-0
కృష్ణరాయ సందర్శనము	0-6-0
[illegible]	0-6-0
కర్నూలు నవాబు వంశావళి	0-2-6
కృష్ణాలహరి	0-4-0
సుధాలహరి	0-2-0
పత్నీవ్రతమాహాత్మ్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
బాదుమీనారు	0-1-0
పంచనదుల చరిత్ర	0-8-0
హాలికల్లూరు జంత్రి	0-2-0
కొత్త కుబూలియత్తులు 100 కి	4-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

నోటు:—హిందువుల పండుగల పత్రికలు ఖర్చైపోయినవి.

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు దాహమనగా నిజమైన అర్థము ప్రాణశక్తి శరీరమందలి చెడుపదార్థమును శుభ్రము చేయుటకు తనకు సహాయ్యము చేయుమని అడుగుటయే తప్ప మరివేరు కాదు. కనుక దాహము పుట్టినపుడు శక్తి కొంత సహాయ్యము నపేక్షించుచున్నదన్నమాట. ఆ సహాయ్యమును మనము చేసిన శరీరము శుభ్రమగును. సన్నిపాతజ్వరముండినను బాలెంతజ్వరమున్నను దాహము అధికముగా ఆయినప్పుడు లోపలజరుగుచున్న ఆ యాత్ర వ్యాధి లోనివంటిదే.

కనుక అతిమూత్రవ్యాధిలోను సమస్తవ్యాధులలోను దాహమైనప్పుడు నీరు బాగుగా త్రాగవలసినదే. ఇక ఆహారమును భుజించుచున్న సమయములందు దాహము అగుటయేదియో యొకలోపమునే సూచించును. ఒకడు బాగా మసాలాలు కారము ఉప్పు జాస్తిగా అన్నములో వాడుతూ ఉంటాడు. అపుడు వాడికి బాగా దాహము వేస్తుంది. అపుడు మంచినీళ్ళు త్రాగవలెనా అక్కరలేదా చెప్పండి. త్రాగవలసినదే. ఎందువలననగా కారము ఉప్పు మసాలా యిటువంటి పదార్థములన్నియు మనశరీరమునకు విషమువంటివి.

ఇవి శరీరములోనుంచి పోగొట్టుటకు ఇందువలన శక్తి వానిని బయటకు వెళ్ళగొట్టటానికి ప్రయత్నం చేస్తూ ఉన్నది.

కరగించడానికి ఎక్కువ నీళ్ళు కావలెను. అపుడు నీళ్ళు త్రాగిన ఆదరింపబడును. కరిగించబడి చెడుపదార్థము బయటకు పంపబడుతుంది. ఎక్కువనూనె పదార్థములు నెయ్యి ఇతరములు తినే సారాయి కూడా త్రాగినపుడు దాహము వేసినప్పుడు మనము చెయ్యవలసిన పని ఏమిటి నీరు బాగా త్రాగుటయే. మరి భోజనమధ్యమున త్రాగిన జఠరరసములు పలుచబడి ఆహారపదార్థము శరీరపోషణకు సరిగా ఉపయోగపడదుగదా మరినీళ్ళు త్రాగుట మంచిదికాదా అంటారేమో. ఆహారము శరీరపోషణ కుపయోగపడవలయునన్న మంచిఆహారమును తినవలయును. అప్పుడు అది దాహము పుట్టించక శరీరపోషణకు పనికివచ్చును.

అట్లుకాక శరీరపోషణకు ఉపయోగపడని పదార్థముల మలినిత అతిదాహమై ఆపదార్థము శరీరమునకు ఉపయోగపడక బహిష్కరింపబడును.

ఇక కొంతమందికి మసాలాలు కారము ఉప్పు ఉపయోగించకుండినను దాహము. దానికి కారణము సరిగా ఆకలి కొనక పూర్వము తిన్నపదార్థమును జీర్ణము చేయుటకు సరిగా రసములు ఊరకుండుట. కనుక కొంతసహాయ్యము కోరి దానిమూలమున ఆ పదార్థముల జీర్ణింపచేయును.

పరగడుపున దాహము వేసిన అజీర్ణపదార్థము జఠరమందుమిగిలియున్నదన్నమాట.

దాహము త్రాగునపుడు గమనించవలసిన ముఖ్యవిషయము మొకటికలదు.

దాహము త్రాగునపుడు మెల్లమెల్లగా కొద్దికొద్దిగా చప్పరించుచు త్రాగవలయును. అట్లు త్రాగుటవలన నోటియందలి ఈరసపదార్థమగు లాలారసము మనము త్రాగునీటియందు కలిసి జఠరములోనికిపోయి అచటనున్న మలినపదార్థమును కరిగించి వెళ్ళగొట్టుటకు సహాయపడును. జఠరమందలి మలినములను కరగించి వెళ్ళగొట్టుటకు స్వాభావికముగా మనదేహమందు శక్తి గలదు. లాలాజలమే శక్తి.

విరేచనములమాత్ర జఠరములోనికిపోగానే నోటనీరు అమితముగా నూరి ఆపదార్థమును కరగించి వెళ్ళగొట్టుటకు సహాయపడును. కనుక నమలుచు తినుపదార్థము మనశరీరపోషణకు పనికిరావలయునంటే దాహమును కలిగించనటువంటి ఆహారము సేవింపవలయును.

కాని దాహమైనపుడు మాత్రము ముప్పదైనను అపుటపుండి చిరకాము. అవసరమగు చెడుపదార్థములతోకూడ దానిని బాగుచేసుకొనటానికి శక్తికి సహాయముగా నీటిసహాయమును అడగడం అవసరంగా త్రాగి అవసరపడదంటంటే మంచిపదార్థాలుండుట యెంతబాగుంటుంది.

దాహమైనప్పుడేనీరు త్రాగి శరీరమును శుభ్రపరచుకొనవలెను కొందరు మధ్యమధ్య కొంతనీటిని త్రాగి శరీరమందలి మలములను వెడలగొట్టుకొనుటకాలము వలదు. ప్రాతఃకాలమున ఉపస్నానమునకలన సమస్తవ్యాధులు నశించును. మనము శరీరమును పైనవేటువంటివాటితో శుభ్రముచేసుకొనుచున్నామో ఆటులనే శరీరములోపలకూడా శుభ్రముచేసుకొనవలెను. ప్రాతఃకాలమున చన్నీళ్ళు త్రాగి లోపలశుద్ధి చేసుకొనుట చన్నీటిస్నానమాచరించి పైశరీరమును శుద్ధిచేసుకొనుట మంచిఆరోగ్యమునిచ్చును. ఉపవాససమయములందు కడుపుఖాళీగానుండినపుడు చన్నీటిని త్రాగి మలమంతయు కరిగింపబడి బహిష్కరణమగును.

దాహమైనపుడు మంచినీళ్ళు త్రాగినచో మలములు కరిగింపబడి బహిష్కరింపబడును. కాని కాఫీ సోడా మొదలగునవి త్రాగిన చెడుపదార్థబహిష్కరణము యెంచి యింకను చెడుపదార్థములు పైగావచ్చి చేయును కాన అట్టివి త్రాగరాదు.

సోడా త్రాగినపుడు శరీరమందలి మలినములు కరిగినవేమో పోవునుగదా మరిసోడా ఎందుకు త్రాగకూడదు. అనిఅడుగుతారేమో చెప్పుతాను వినండి సోడాలోనుండుగాలి (Gas) నిరుపయోగపదార్థమును శరీరపోషణకుపనికివచ్చు పదార్థములుగావు.

ఆవిషపదార్థములు. ఆవిషము మనశరీరమందు ప్రవేశించగనే శరీరమందు జీర్ణరసములు బాగుగాఊరి ఆపాడుపదార్థములను బహిష్కరించుటకు చాలప్రయత్నము చేయును. ఈ ప్రయత్నములో శక్తికి వృద్ధి కలిగి తాత్కాలికముగా చేరిన చెడుపదార్థములతో పాటు ఇదివరకుచేరియున్న చెడుపదార్థములను కూడ కొద్దిగా బహిష్కరించును. అప్పుడు కొద్దిగా శాంతిచేకూరును. కాని సహజమైనది కాదు కనుక అవసరము శక్తి యుద్రేకింపబడి చేసినపని కనుక శరీరమందలి శక్తి చాలఖర్చగును. దయ్యమును వెడలగొట్టుటకు రాక్షసుని సహాయ్యముకోరి ఒకడు దయ్యమును వెడలగొట్టించినాడట. తరువాత ఆరాక్షసి దయ్యమే ఏడ్పించిన దానికంటే వందరెట్లు ఎక్కువగా వానిని ఏడ్పించినట. చివరకు పశ్చాత్తాపపడ్డాడు ఎందుకు తెచ్చుకొన్నానురా చేతులారదీన్ని దీనికంటె దయ్యముండినట్లైతేనే బాగుండేదనుకొన్నాడట.

దయ్యములనుగురించిన సంగతి సాంతముగా మరియొకచోట మనవి చేస్తాను ఇట్లాగేనుంటవి సారాయి సోడా మొదలగు పానీయములస్థితిమందులసంగతికూడాను తేమందులు సోడాలు సారాయీలు మనదేహంమీద పనిచేయవు. మనదేహమే వానిమీద ప్రతీకారం చేయును. ఈప్రతీకారము చేయుటలో శరీరమందు కొంతచెడుపదార్థము బహిష్కరణ అయినను ప్రాణశక్తి యెక్కువగా క్షీణించును విరేచనములగుటకు వాడుమందులన్నియు నిట్టివే. కాన అస్వాభావికములగు వానిని ప్రక్కపెట్టి ఇంతవరకు చెప్పినమాటలను సరిగా ఆలోచించి తగిన స్వాభావికమైన సహాయముచేసి దేహదేవాలయమును బాగుచేసుకొని కృతార్థులయ్యెదరు గాక.

REG. No. N. 45.

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy